# ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలిస్తే రూ.25 వేల ప్రోత్సాహకం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




**సుల్తానాబాద్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)**రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్‌ను సద్వినియోగం చేసుకుంటే అనేక ప్రాణాలను రక్షించవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు.

2



ప్రజాజ్యోతి
మంగళవారం 14 ఏప్రిల్ 2026
12 పేజీలు
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి


## ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు 27 వ వర్ధంతి వేడుకలు

**రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా**



ముత్తారం,ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి) మండలంలో సోమవారం రోజు మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతిని పురస్కరించుకుని నిర్వహించిన సేవా కార్యక్రమాలు ముత్తారం మండలంలో విశేష స్పందన పొందాయి.

2

# అతివేగం , నిర్లక్ష్యం తోనే రోడ్డు ప్రమాదాలు

- చిన్న జాగ్రత్తలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలి
- వాహన దారులు విధిగా సీటు బెల్ట్ ధరించాలి
- రోడ్ సేఫ్టీ పై అవగాహన పెంచుకోవాలి

**కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 13( ప్రజాజ్యోతి )**

ప్రస్తుత సమాజంలో అతివేగం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ఎందరో విలువైన తమ ప్రాణాలను కోల్పోతున్నారని.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.

2

# భద్రంగా.. సామాజిక బాధ్యతగా రోడ్డుపై వెళ్లాలి

- వాహనదారులు, ప్రజల భద్రతకు అరైవ్.. అలైవ్ కార్యక్రమాలు అమలు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- పోలీస్ శాఖ ఆద్వర్యంలో అరైవ్.. అలైవ్ కార్యక్రమం గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు



**కొనరావుపేట, ఏప్రిల్.13(ప్రజా జ్యోతి)**రోడ్డుపై వెళ్లే ప్రతి వాహనదారుడు భద్రంగా సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

8

# డంపింగ్ యార్డును తనిఖీ చేసిన మేయర్

**మంటలు అదుపు, బయోమైనింగ్ వేగవంతం చేయాలని ఆదేశాలు**



**కరీంనగర్ టౌన్,ఏప్రిల్ 13( ప్రజాజ్యోతి )**

నగర ప్రజలను దశాబ్దాలుగా వేధిస్తున్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. బుధవారం బైపాస్ రోడ్డులో ఉన్న నగరపాలక సంస్థ డంపింగ్ యార్డును ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు.

2

## ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలిస్తే రూ.25 వేల ప్రోత్సాహకం

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో నిర్వహించిన 'ఏరైవ్ఏలైవ్' అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంటను గోల్డెన్ అవర్‌గా పరిగణిస్తారని, ఈ సమయంలో బాధితులకు తక్షణ వైద్యం అందిస్తే ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. గోల్డెన్ అవర్‌లో చికిత్స అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. హిట్ అండ్ రన్ కేసులు సహా రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన లేదా గాయపడిన బాధితులకు ప్రభుత్వం రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. గత ఏడాది జిల్లాలో సుమారు 30 మంది బాధితులకు ఈ సహాయం అందినట్లు పేర్కొన్నారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఈ పథకాలు త్వరలో అమల్లోకి రానున్నాయని చెప్పారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న కలెక్టర్, డ్రంక్ అండ్ డ్రైవ్, అతివేగం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భషిరోద్దీన్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ట్రాఫిక్ సిఐ అనిల్ సీఐ సుబ్బారెడ్డి ఎస్సై చంద్రకుమార్ గ్రామ సర్పంచ్ వీరగోని రమేష్‌గౌడ్ కార్యదర్శి ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో పాటు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు 27 వ వర్ధంతి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ నెల 3, 4 తేదీల్లో ముత్తారం ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా వేలాది మంది ప్రజలు లబ్ధి పొందగా,అందులో ఎంపికైన వారికి సోమవారం కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.ముత్తారంలోని వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్,పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై కేశనపల్లి గ్రామంలోని శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో కళ్లజోడు అవసరమైన వారు,అలాగే కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేసుకున్న మొత్తం 1300 మందికి కళ్లజోళ్లు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యలు గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రజాసేవా తత్వాన్ని కొనసాగిస్తూ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు.కంటి వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయడం విశేషం.ముఖ్యంగా వృద్ధులు, పేద కుటుంబాలకు చెందిన వారు ఈ శిబిరం ద్వారా పెద్ద ఎత్తున లబ్ధి పొందారు.కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి ఇది వరంగా మారిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.ప్రజలు ఈ కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేస్తూ,భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మండల నాయకులు మహిళల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్,స్థానిక,పార్టీ నాయకులు, సర్పంచులు,యూత్ నాయకులు,వైద్యులు,సేవా సంస్థల ప్రతినిధులు,పాల్గొన్నారు.

# అతివేగం , నిర్లక్ష్యం తోనే రోడ్డు ప్రమాదాలు

(మొదటి పేజీ తరువాయి)



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో రెండో విడత అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో ప్రారంభించారు. ఈనెల 13 నుంచి 18 వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.మొదటి రోజైన సోమవారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)లక్ష్మి కిరణ్, రవాణా శాఖ, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా *రోడ్డు భద్రత సేఫ్టీ కమిటీ చైర్ పర్సన్ గా కలెక్టర్* మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అతివేగం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ఎందరో విలువైన తమ ప్రాణాలను కోల్పోతున్నారని.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించే ఉద్దేశంతో రెండో విడత అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని తిమ్మాపూర్ మండలం రామకృష్ణకాలనీలో ప్రారంభించారు. ఈనెల 13 నుంచి 18 వరకు అరైవ్ అలైవ్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.మొదటి రోజైన సోమవారం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు కరీంనగర్ సీపీ గౌస్ ఆలం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)లక్ష్మి కిరణ్, రవాణా శాఖ, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా *కలెక్టర్ మాట్లాడుతూమనం తీసుకునే జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉంటామన్నారు.అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో చైతన్యం పెంచి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సర్పంచ్ అధ్యక్షతన గ్రామానికి రోడ్డు కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గ్రామ సభలో రోడ్డు భద్రత నిబంధనలు ప్రజలకు వివరించాలన్నారు. పంచాయతీరాజ్, ఆర్అండ్ బీ, రవాణా శాఖ అధికారులు.. రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయాలన్నారు.

ప్రాణాల కంటే ఏది విలువైంది కాదని చిన్న చిన్న జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. క్షతగాత్రుల కోసం జీజీహెచ్ లో ట్రామా కేర్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. గ్రామాల్లో అత్యవసర వేళ సంప్రదించాల్సిన అంబులెన్స్, పోలీసుల నెంబర్ పై అవగాహన కల్పించాలని సూచించారు. సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ మన జిల్లాలో అలుగునూరు చౌరస్తా నుంచి రేణిగుంట టోల్గేట్ వరకు హైవే పై ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

ఇందులో ఎక్కువమంది ద్విచక్ర వాహనదారులు, పాదాచారులేనని.. ప్రమాదం జరిగిన మొదటి గంటలోపు క్షతగాత్రులను ఆసుపత్రికి తీసుకెళ్తే వారి ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. ప్రమాదం గురించి తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తే రహవీర్ సింగ్రథకం కింద 25 వేల బహుమతి అందిస్తామన్నారు.మన జిల్లాలో రహవీర్ సింగ్ కింద 33 ఆసుపత్రులు క్యాష్ లెస్ సేవలు అందిస్తున్నట్లు వివరించారు. క్షతగాత్రులకు *రూ. లక్షన్నర వరకు ఏడు రోజులు వైద్య సేవలు* అందిస్తున్నట్లు వివరించారు.బైక్ పై వెనకాల కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలన్నారు. మన వాహనాన్ని సకాలంలో సర్వీస్ చేయించుకోవాలని సూచించారు.

రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో చనిపోయేవారు ఎక్కువగా 20 40 ఏళ్ల వారు, వృద్ధులే ఎక్కువ అని.. జాగ్రత్తగా రోడ్డు దాటాలన్నారు.రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు.. ప్రమాద బాధితులకు సాయం చేయకుండా ఫోటోలు , వీడియోలు తీస్తున్నారని ఈ పరిస్థితిలో మార్పు రావాలని సిపి పేర్కొన్నారు. సహాయం అందిస్తే ఒకరి ప్రాణాలు కాపాడిన వారు అవుతారని సూచించారు.ప్రతి ఒక్కరూ సీపీఆర్, ప్రథమ చికిత్సపై అవగాహన కల్పిస్తామని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ* మాట్లాడుతూ మనం ఏది ఆరంభశురత్వం మాదిరి చేయవద్దని నిరంతరం ని బంధనలు పాటించాలన్నారు. లైసెన్స్ లేకుండా పిల్లల చేతికి బైక్ లు ఇవ్వవద్దని తల్లి దండ్రులకు సూచించారు. ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం ఎన్నో కష్టాలు పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదంధనవంతులు, పేదలు అని చూడదని, కొందరు మంత్రులు, సినీ నటుల కుమారులను రోడ్డు ప్రమాదం బలి తీసుకుందన్నారు. మనం బాధ్యతగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు. తమ భర్తలకు తాగుడు మాన్పించాలని మహిళలకు సూచించారు. మద్యం సేవించి నడపడంతోనే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయనివాటి నివారణకు అరైవ్ అలైవ్(ఇంటికి చేరండి సురక్షితంగా)ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు తమ భర్తలకు తాగుడు మాన్పించాలని మహిళలకు సూచించారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదంలో ఇంటి పెద్దలను కోల్పోయిన ఇద్దరు మహిళలు తాము పడుతున్న కష్టాలను వివరించారు. తమలాంటి కష్టం ఎవరికి రావద్దని.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని కోరారు. అనంతరం రోడ్డు భద్రత నిబంధనలు వివరించే పెన్ డ్రైవ్ ను సర్పంచ్ కి అందజేశారు. అంతకుముందు ర్యాలీ తీసి ప్రధాన కూడలి వద్ద రోడ్డు భద్రత ప్రతిజ్ఞ గ్రామస్తులతో చేయించారు.వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పలువురికి హెల్మెట్లు పంపిణీ చేశారు.జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి, స్థానిక సర్పంచి గుజ్జుల శ్వేతా రెడ్డి ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్ రోడ్డు రవాణా శాఖ, వివిధ శాఖల అధికారులు సర్పంచులు పలు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డును తనిఖీ చేసిన మేయర్

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల డంపింగ్ యార్డులో మంటలు చెలరేగి పొగ, దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మేయర్ స్థలాన్ని తనిఖీ చేశారు. వ్యాప్తిచెందుతున్న మంటలు, పొగను మూడు రోజుల్లో వాటర్ ట్యాంకర్ల సహాయంతో పూర్తిగా అదుపు చేయాలని అధికారులను ఆదేశించారు.డంపింగ్ యార్డులో కొనసాగుతున్న బయోమైనింగ్ ప్రక్రియను కూడా మేయర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతిరోజూ సుమారు 150-180 మెట్రిక్ టన్నుల చెత్త చేరుతున్న నేపథ్యంలో పేరుకుపోయిన పాత వ్యర్థాలను వేగంగా తొలగించాలని సూచించారు.బయోమైనింగ్ పనుల్లో జాప్యంపై అసహనం వ్యక్తం చేస్తూ, నిర్దేశిత గడువులోగా చెత్తను వేరు చేసి ప్రక్రియను వేగవంతం చేయాలని కాంట్రాక్ట్ ఏజెన్సీకి హెచ్చరికలు జారీ చేశారు.మేయర్ మాట్లాడుతూ ప్లాస్టిక్, మట్టి డంపింగ్ యార్డు సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. మంటలు మళ్లీ చెలరేగకుండా, సమీప కాలనీల ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**కేంద్ర సహకారంతో ప్రక్షాళన పనులు వేగం**

డంపింగ్ యార్డు ప్రక్షాళనకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తున్నదని మేయర్ వెల్లడించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ప్రధాని నరేంద్ర మోదీని కలిసి నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. గత 40 ఏళ్లుగా పేరుకుపోయిన సుమారు 5 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తలో ఇప్పటికే లక్ష టన్నుల పైగా శుద్ధి చేసినట్లు చెప్పారు. స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 కింద కేంద్రం నుంచి ₹2 కోట్లు మంజూరయ్యాయని, త్వరలో మరో బయోమైనింగ్ యంత్రాన్ని ఏర్పాటు చేసి రోజుకు 400 టన్నుల చెత్తను ప్రాసెస్ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిగిలిన వ్యర్థాలను



పూర్తిగా తొలగించి, డంపింగ్ యార్డు స్థలాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు.ఈ పనులు పూర్తయితే మానేరు నది పరివాహక ప్రాంతంలో కాలుష్యం తగ్గి నగరవాసులకు ఉపశమనం కలుగుతుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాసం గణేష్, చంద్ర, వసంత లక్ష్మీ భూమయ్యతో పాటు నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# పోషణ్ పక్వాడలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం

**బీమారం ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి** పోషణ్ పక్వాడలో స్థానికంగా లభించే కూరగాయలు, ఆకు కూరలు, ధాన్యాలు, చిరుధాన్యాలతో వంటలపై అవగాహన ఐసీడీఎస్ జగిత్యాల ప్రాజెక్టు పరిధిలోని భీమారం సెక్టార్ లో కాచారం అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్‌తో కలిసి గృహ సందర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.2018లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పోషణ్ మాసం ఈ సంవత్సరంతో 8వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని తెలిపారు. జనాభా ఆరోగ్యమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.మొదటి 1,000 రోజులు (గర్భధారణ నుండి 2 సంవత్సరాలు) పిల్లల ఆరోగ్యం మరియు మెదడు ఎదుగుదలకు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ సమయంలో పోషకాహార అలవాట్లలో మార్పు తీసుకురావడానికి తల్లులకు అవగాహన కల్పించారు.

**పిల్లల ఆరోగ్యం, కోసం పాటించాల్సిన అంశాలు**

- సమతుల్య ఆహారం
`ప్రొటీన్, కార్బోహైడ్రేట్స్, కొవ్వులు, విటమిన్లు, మినరల్స్ కలిగిన ఆహారాన్ని అందించాలి. పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, పప్పులు, మాంసం, గింజలను ఆహారంలో చేర్చాలని సూచించారు.
- `తరచూ చిన్న భోజనాలు
23 గంటలకు ఒకసారి చిన్న భోజనాలు ఇవ్వడం వల్ల శక్తి స్థాయిలు మెరుగుపడి పెరుగుదలకు సహకరిస్తుందని తెలిపారు.

3.నీటి సమతుల్యత
తరచూ నీరు, పాల, పండ్ల రసాలు ఇవ్వాలని, డీహైడ్రేషన్ మెదడు పనితీరును ప్రభావితం చేస్తుందని వివరించారు.

- .ఆరోగ్యకరమైన కొవ్వులు
చేపలు, గింజలు, విత్తనాల ద్వారా అవసరమైన కొవ్వు ఆమ్లాలు అందించడం మెదడు ఎదుగుదలకు ఎంతో అవసరమని తెలిపారు.
- `సరైన ఆహార అలవాట్లు
ఆహారం తీసుకునే సమయంలో టీవీ, మొబైల్ దూరంగా ఉంచి, కుటుంబంతో కలిసి భోజనం చేయడం ద్వారా పిల్లలకు అలవాట్లు నేర్పాలని సూచించారు.

ఈ పద్ధతులు పాటిస్తే పిల్లల ఆరోగ్యం మరియు మెదడు ఎదుగుదలకు బలమైన పునాది వేసినట్టేనని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి, సులోచన, తల్లులు పద్మ, గడుగు రాధిక, శంకర్ పాల్గొన్నారు.



## వాలీబాల్ టోర్నమెంట్ విజేత టిఆర్ బి జట్టు

**రాయికల్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** మహాత్మ జ్యోతిరావ్ బాపూలే అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు ఆవరణలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాయికల్ శాఖ నిర్వహిస్తున్న మండలస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో టి ఆర్ బి జట్టు ప్రథమ స్థానంలో , ద్వితీయ స్థానంలో తాట్లవాయి గ్రామజట్టు నిలిచాయని ఫిజికల్ డైరెక్టర్ పుర్రె రమేష్ తెలిపారు. విజేతలకు అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 14న రాయికల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బహుమతులు అందజేయనున్నట్లు ఆయన వివరించారు క్రీడల సక్రమనిర్వహణకు వ్యాయామ ఉపాధ్యాయులు బందెల శ్రీనివాస్,సి.హెచ్ ప్రతాప్,ఆకు రాజేందర్ అనంతుల శ్రీకాంత్, సహకరించారని ఆయన అన్నారు . గెలుపు సాధించిన క్రీడాకారులకు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు నాయకులు ఉపాధ్యాయులు మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ కౌన్సిలర్ పుర్రె శ్రీధర్ తదితరులు అభినందనలు తెలిపారు.



## పిల్లలకు సరైన పోషక విలువలు అందించాలి సూపర్వైజర్ జానకి*

**గొల్లపెల్లి ఏప్రిల్13 ప్రజాజ్యోతి** గొల్లపల్లి సెక్టార్ పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామ అంగన్వాడి కేంద్రం 1&2 లలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జానకి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పిల్లల పేరెంట్స్ వాళ్ళ ఇంట్లో వంట కార్యక్రమం ఏర్పాటు చేసి పోషక విలువలు గల ఆహార పదార్థాలు తయారు చేయించి మీ పిల్లలకు సరైన పోషక విలువలు అందించాలని ప్రతి ఒక్కరూ కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని గర్భిణీలను బాలింతలను పిల్లల తల్లులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జానకి అంగన్వాడి టీచర్లు మానాల తిరుమల మ్యాడ వరం స్వప్న ఆశాలు లక్ష్మి రాధ తల్లులు పాల్గొన్నారు

## కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు తప్పనిసరి

**కొడిమ్యాల, ఏప్రిల్ 13,(ప్రజాజ్యోతి):** రబీ సీజన్‌కు సంబంధించి వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు మండల కేంద్రంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ-శ్రీ దుర్గ మండల సమాఖ్య కార్యాలయంలో అవగాహన నిర్వహించారు.అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ నరేష్‌ను



సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఖాజా సామీ అహ్మద్, ఏపీఎం మల్లేశం, మండల సమాఖ్య పద్మ పాల్గొన్నారు.

## చర్లపల్లి లో పోషణ పక్షోత్సవాల కార్యక్రమం,

**ఎండపల్లి, ఏప్రిల్ 13, ప్రజా జ్యోతి**
గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు.మొదటి వెయ్యి రోజులు,అత్యంత కీలకమైనవి. దీన్ని దృష్టిలో ఉంచుకుని మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి ఇందులో భాగంగా చర్లపల్లి, గుల్లకోట గ్రామాల్లో తల్లులు, గర్భిణులకు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రసవానంతరం మొదటి ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తున్నారు. అనారోగ్యకరమైన,



ప్యాకెట్లలో లభించే. చిరుతిళ్ల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, స్థానికంగా లభించే చిరుధాన్యాలతో వంటకాల ప్రదర్శనలు సైతం చేపట్టారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ వాణిశ్రీ సూపర్వైజర్ ఆండాళ్, పర్యవేక్షించగా అంగన్వాడి ఉపాధ్యాయురాలు పద్మ, గర్భిణీ స్త్రీలు, తల్లులు పిల్లలు గ్రామస్తులు,పాల్గొన్నారు,

## అరైవ్-అలైవ్ గ్రామసభ నిర్వహణ

**మేడిపల్లి ఏప్రిల్13ప్రజాజ్యోతి** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ IPS గారి ఆదేశాల మేరకు మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో అరైవ్అలైవ్ ప్రోగ్రాం లో భాగంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది.భాగంగా మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి పోస్టర్ ఆవిష్కరణ చేసి, ప్రజలచే రోడ్డు భద్రతా నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు.అలాగే కొండాపూర్-రంగాపూర్ రోడ్డుమధ్య గల గుంతలను పూడ్చి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించా




రు.ఈ కార్యక్రమంలో R&B AEE యశ్వంత్, ఆర్ఐ రమేష్, జిపిఓ సువర్ణ, పంచాయతీ సెక్రటరీ ఇసాక్, కొండాపూర్ సర్పంచ్ సంజన శ్రీనివాస్, ఉప సర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**123 మందికి వైద్య పరీక్షలు**

**రాయికల్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):**మండలంలోని భూపతిపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రతిమ వైద్యులు స్నేహ,గాయత్రి మొత్తం 123 మందికి కంటి పరీక్షలు నిర్వహించి,21 మందిని కరీంనగర్ నగునూరు ప్రతిమ ఆసుపత్రికి రిఫర్ చేశారు.రిఫర్ చేసిన వారికి మంగళవారం ఉచిత బస్సు సౌకర్యం కల్పించి,ప్రతిమ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి తెలిపారు.సర్పంచ్ గుర్రం భావన, మార్కెటింగ్ సిబ్బంది ప్రకాష్‌రావు, శ్యామల,ఉపసర్పంచ్ మూగల సంజీవచారి,మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్,గ్రామీణ వైద్యులు జలంధర్,ప్రసాద్,వార్డు మెంబర్లు రాము,కొమురయ్య,శేఖర్,గంగారెడ్డి పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్‌పై మత పరిమితులు అన్యాయం



**కొడిమ్యాల, ఏప్రిల్ 13, (ప్రజాజ్యోతి-):**షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) రిజర్వేషన్‌ను మతంతో అనుసంధానం చేయడం సమానత్వ సూత్రానికి విరుద్ధమని, ఈ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కూడా రాజ్యాంగంలోని సమానత్వ భావనకు విరుద్ధంగా ఉందని మానవ హక్కుల నేర నిరోధక సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పర్లపల్లి ఏలీయా తీవ్రంగా విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.1950 రాష్ట్రపతి ఉత్తర్వు ప్రకారం ఎస్సీ హోదా మొదట హిందూ మతానికి మాత్రమే పరిమితమైందని, అనంతరం సిక్కులు, బౌద్ధులకు విస్తరించినప్పటికీ ఇతర మతాలకు వర్తించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు .అందువల్ల ఎస్సీ హక్కులను మతంతో అనుసంధానం చేయకుండా, సామాజిక వెనుకబాటుతనాన్ని ఆధారంగా చేసుకుని అందరికీ సమానంగా కల్పించాలని డిమాండ్ చేశారు. ఇది ఏ మతంపై విమర్శ కాదని, సమానత్వం సాధన కోసం చేసిన విజ్ఞప్తి మాత్రమేనని తెలిపారు. సమాన హక్కుల సాధన కోసం మానవ హక్కుల సంఘం ఎల్లప్పుడూ పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

## బీర్ పూర్ టీజీబీ బ్యాంక్ ఆధ్వర్యంలో రూ. 2 లక్షల బీమా చెక్కు పంపిణీ

**బీర్ పూర్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** బీర్ పూర్ మండలంలోని కండ్లపల్లి గ్రామానికి చెందిన తొగిటి స్వరూప (49) మృతి చెందగా, ఆమె పేరిట ఉన్న ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా మంజూరైన రూ. 2,00,000/ విలువైన చెక్కును సోమవారం ఆమె భర్త, నామినీ అయిన నాగభూషణంకు అందజేశారు.గత కొద్దిరోజుల క్రితం స్వరూప అనారోగ్యంతో మరణించగా, బీర్ పూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ విక్రమ్ మరియు సారంగాపూర్ సి.ఎఫ్.ఎల ¯కౌన్సిలర్ల ప్రత్యేక చొరవతో ఈ బీమా సొమ్ము మంజూరైంది. మేనేజర్ విక్రమ్ మాట్లాడుతూ "సామాన్య ప్రజలకు ఆపద కాలంలో ఆర్థిక భరోసా కల్పించడంలో ప్రభుత్వ బీమా పథకాలు ఎంతగానో దోహదపడతాయి. ప్రతి ఒక్కరూ బ్యాంకుల్లో అందుబాటులో ఉన్న ఇలాంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి" అని ఆయన పేర్కొన్నారు.

## రాయికల్ పురపాలక సంఘం కార్యాలయంలో
# రోడ్డు భద్రత"అవగాహన సదస్సు




**రాయికల్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** రాయికల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సును తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు, "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా రాయికల్ పురపాలక సంఘం కార్యాలయంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా వారోత్సవాల సదస్సును సోమవారం నిర్వహించారు.పెరుగుతున్న రహదారి ప్రమాదాలను అరికట్టడానికి వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మరియు అతి వేగాన్ని నియంత్రించుకోవాలని తెలిపారు.రోడ్డు భద్రత మనందరి బాధ్యత' అనే నినాదంతో ప్రజల్లో మార్పు తీసుకురావడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని రహదారి నిబంధనలు పాటిద్దాం సురక్షితంగా గమ్యాన్ని చేరుకుందాం అని ఎస్.ఐ సుధీర్ రావు ఈ సందర్భంగా వివరించారు. మున్సిపల్ ఛైర్మన్ కట్కం రవీంధర్, మున్సిపల్ కమీషనర్ కీర్తి నాగరాజు,మున్సిపల్ కౌన్సిలర్లు తోపారపు ప్రశాంతి, మానస,మౌనిక, మహేశ్వరీ నాగరాజు, భూక్య రాకేష్, గంగాధర్,ఆర్.ఐ దేవదాస్, నాగరాజు, పురపాలక సిబ్బంది మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## బారాస పార్టీ సన్నాహక సమావేశం,

**ఎండపల్లి, ఏప్రిల్ 13, ప్రజా జ్యోతి:**జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజరాంపల్లి లో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో భారాస పార్టీ సన్నాహాక సమావేశం నిర్వహించడం జరిగింది,జగిత్యాలలో జరిగే,తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కెసిఆర్ భారీ బహిరంగ సభకు ఎండపల్లి మండలం నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు వెళ్లి బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం ఎండపల్లి మండలం రాజరాంపల్లి లో మండల కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది, మండల అధ్యక్షులు సింహాచలం జగన్ మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం అలాగే మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పార్టీలో చేరుతున్న శుభ సందర్భంగా మండలం లోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు ఈ నెల 20 న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు,

## ఆర్టీఐ ఉల్లంఘనపై అధికారికి నోటీసులు




**కొడిమ్యాల,ఏప్రిల్ 13,(ప్రజాజ్యోతి):** సమాచార హక్కు చట్టం కింద కోరిన సమాచారం ఇవ్వకపోవడంతో జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారికి రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ నోటీసులు జారీ చేసింది.మండలానికి చెందిన కొండూరి కొండయ్య తెలిపిన వివరాల ప్రకారం.. కొడిమ్యాల గ్రామంలో జరుగుతున్న అక్రమ నిర్మాణంపై పంచాయతీ ఈవోకు పలు మార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. దీనిపై జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో ఆర్టీఐ దరఖాస్తు చేశారు. అయితే 45 రోజులు గడిచినా సమాచారం ఇవ్వకపోవడంతో సెక్షన్ 19(1) కింద అప్పీల్ చేసారని, దానికి కూడా స్పందన లేకపోవడంతో రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు., ఏప్రిల్ 15న హైదరాబాద్‌లోని కార్యాలయంలో పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆదేశిస్తూ జిల్లా పంచాయతీ అధికారికి నోటీసులు జారీ చేసినట్లు కొండయ్య తెలిపారు.

# రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి




**ఎండపల్లి, ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి** రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జగిత్యాల డిఎస్పి రఘు చందర్ సూచనలతో ధర్మపురి సిఐ ఎ.రామ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా వాహనదారులకు భద్రత నియమాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ అన్నారు.

సోమవారం ఎండపల్లి మండలం లోని అంబారిపేట గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ఎస్సై పి ఉదయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ,హెల్మెట్ వినియోగం, సీటు బెల్టు ప్రాధాన్యత, డ్రైవింగ్ ,నియమాలను ప్రతి ఒక్కరు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని వారు తెలిపారు.మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని, ఈ నిర్ణయాన్ని ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామనీ వారు తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పట్ల అవగాహన ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. గ్రామస్తులు, అధికారులు అందరూ కలిసి రోడ్డు భద్రత నియమాలను ఖచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు, అదేవిధంగా ఒక రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీలో సర్పంచ్‌తో పాటు వివిధ విభాగాల ఉద్యోగులు, మహిళలు కూడా సభ్యులుగా ఉండేలా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం అనంతరం అంబారిపేట గ్రామ శివారులో రోడ్ పక్కన గా చెట్ల పొదల్లను, గ్రామా పంచాయతి సిబ్బందితో కలిసి తొలగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ పంచాయతి కార్యదర్శి, సర్పంచ్, ఉప సర్పంచ్, ఆశా వర్కర్లు, కారోబార్ పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతపై అవగాహన
# ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహణ

**ముస్తాబాద్, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి ):**99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం రోజున "అరైవ్ ఏ లైవ్" రోడ్డు భద్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ , ఎస్ఐ గీరుకు జ్యోతి , కార్యదర్శి నవ్య , ఉప సర్పంచ్ ఏనగందుల సుమన్, శరత్ గౌడ్, అశోక్, యాదగిరి గౌడ్, వేముల నరేందర్, వెంకట్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.అలాగే అధికారులు, గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అవగాహన కల్పించారు.

## బదనకల్ గ్రామంలో ఘనంగా
## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**ముస్తాబాద్, ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి ):**బదనకల్ గ్రామంలో భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ మరియు ఎంపీపీ ఎస్ బదనకల్ పాఠశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చూపించిన సమానత్వం, విద్యా ప్రాధాన్యం, సామాజిక న్యాయం వంటి విలువలను పాటించాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు ప్రసంగాలు, నినాదాలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అంబేద్కర్ సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## అరైవ్ అలైవ్"తో రోడ్డు భద్రతపై చైతన్యం

బుగ్గారం, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి ): రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించే లక్ష్యంతో బుగ్గారం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సోమవారం "ARRIVE ALIVE" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు పంచాయతీ రాజ్ సిబ్బంది, ఏఈ, ఎంఈఓ, పాఠశాల హెచ్‌ఎంలు, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పారామెడికల్ సిబ్బంది, యువత హాజరయ్యారు.సబ్‌ఇన్స్పెక్టర్ జి.సతీష్ మాట్లాడుతూ నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, హెల్మెట్‌సీటుబెల్ట్ వినియోగం లేకపోవడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్నపాటి జాగ్రత్తలతోనే ప్రాణాలను రక్షించుకోవచ్చని సూచించారు.కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రధాన రహదారిపై గుంతలను పూడ్చే పనులు చేపట్టడంతో పాటు, రోడ్డు పక్కన ఉన్న పొదలను తొలగించారు. దీంతో ప్రయాణికులకు స్పష్టమైన దర్శనం లభించి ప్రమాదాల అవకాశాలు తగ్గుతాయని అధికారులు తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని గ్రామస్తులు కోరారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.



## తెర్లుమద్ది గ్రామంలో లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

**ముస్తాబాద్, ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి ):**తెర్లుమద్ది గ్రామంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా అధికారులు గ్రామాన్ని సందర్శించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ అంజిరెడ్డి, ఆపరేషన్ ఎస్ఈ భిక్షపతి, డీఈ అశోక్, ఏఈ విష్ణు తేజ గ్రామంలోని పరిస్థితులను పరిశీలించారు. గ్రామంలో విద్యుత్ లోపాలు తీవ్రంగా ఉన్నాయని సర్పంచ్ బైతి దుర్గమ్మ అధికారులకు వివరించారు. సమస్య తీవ్రతను గుర్తించిన అధికారులు వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టారు.కార్యక్రమంలో డైరెక్టర్ అంజిరెడ్డి, ఏఈ విష్ణు తేజ, లైన్ ఇన్స్పెక్టర్ జగదీష్, లైన్మెన్ రాంబాబు, హెల్పర్ వెంగల్ రెడ్డి, దేవేందర్ చారి పాల్గొన్నారు. అలాగే గ్రామ కార్యదర్శి సౌజన్యతో పాటు వార్డు సభ్యులు బద్ధ రాములు, చిర్రం మహేష్, నీతేట్ల రూప, కొమ్మెట రాజు, అంతడుపుల మంజుల దేవయ్య, కొమ్మెట రాజలింగయ్య, కొండం విష్ణు, జంపెల్లి తిరుపతి, గోక దివ్య-స్వామి, మామిండ్ల కనకవ్వ-శ్రీనివాస్ మరియు రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.గ్రామాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## అంగన్వాడీలో పోషణ పక్షం వేడుకలు

**కొడిమ్యాల, ఏప్రిల్ 13,(ప్రజాజ్యోతి):** మండలం పూడూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలతో వంటల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు '1000 డేస్' ప్రాముఖ్యతను వివరించి శ్రీమంతం నిర్వహించారు. తదనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేపట్టారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడారి మల్లేశం, ఉపసర్పంచ్ సంతోష్, ఐసీడీఎస్ మల్యాల ప్రాజెక్ట్ సీడీపీఓ వీరలక్ష్మి, సూపర్వైజర్ సుధారాణి, కార్యదర్శి నవీన్ కుమార్, వార్డు సభ్యుడు తిరుపతి , అంగన్వాడీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాసు కు వినతి పత్రం

# ఇచ్చిన టి డబ్ల్యూ జె ఎఫ్ కార్యవర్గం



వేములవాడ,ఏప్రిల్,13,ప్రజాజ్యోతి వేములవాడ పట్టణంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్ ను కలిసి ఫెడరేషన్ సభ్యుల యొలక్క సమస్యలను వివరించిన అధ్యక్షుడు బొప్పా బిక్షపతి మరియు టి డబ్ల్యూ జె ఎఫ్ కా ర్యవర్గము సోమవారం రోజున ఎమ్మెల్యే ని కలిసి గత ప్రభుత్వం లో ఇండ్ల స్థలాలు చాలా మందికి ఇచ్చారు మాకు ఇవ్వలేదని తెలియజేశారు టి డబ్ల్యు జే ఎఫ్ యొక్క సభ్యులు గతప్రభుత్వం లో 10సంవత్సరాలు గా వేము లవాడ ఎమ్మెల్యేకు మంత్రులకు కలెక్టర్ మరియు ఆర్డీవో కు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన గత ప్రభుత్వంలో న్యాయం జరగలేదని మీరైనా న్యాయం చేయాలి అని మీరే ప్రభుత్వం నుండి మాకు రావ ల్సిన ఖాళీ స్థలాలు ఇప్పించాల ని ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూములు ఇప్పించాలని అన్నారు తరువాత టి డబ్ల్యూ జె ఎఫ్ కార్యవర్గ సభ్యులు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కు ఇండ్ల స్థలాలుమరియు అర్హులైన వారికీ డబుల్ బెడ్ రూ ములు ఇవ్వాలని టి డబ్ల్యూ జె ఎఫ్ ప్రెస్ క్లబ్ సభ్యులు వినతి పత్రం అందజేశారు రాజన్న సిరిసి ల్ల జిల్లా కలెక్టర్ ఆర్డీవో వేముల వాడ కు పరిశీలించి అర్హులైన వారినీ గుర్తించి సెలెక్ట్ చేసి నివేది క ఇవ్వాలని చెప్పారు

## ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం

**గంభీరావుపేట ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** మహిళలు, చిన్నారుల ఆరోగ్యాభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న పోషణ పక్వాడ కార్యక్రమాలు గంభీరావుపేట మండల కేంద్రంలోని గాంధీ స్కూలు వద్ద గల 4 అంగన్వాడి కేంద్రాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తల్లులు, సంరక్షకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం తల్లులు, సంరక్షకుల మధ్య వంటల పోటీలు నిర్వహించి వారి ప్రతిభను ప్రోత్సహించారు. కార్యక్రమంలో భాగంగా పోషకాహారంపై అవగాహన కల్పిస్తూ, ప్రతి వంటకంలో ఉపయోగించిన పదార్థాల పోషక విలువలను వివరించారు. సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని సూపర్ వైజర్ వనిత తెలిపారు.ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మనర్సయ్య గౌడ్ ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, పిట్ల శ్రీమతి, వరలక్ష్మి, ఎగదండి స్వామి, రాజనర్సు,దేవరాజ్, అర్జున్ అంగన్‌వాడీ టీచర్లు శ్రావణి,భాగ్య, రాధమ్మ, శోభ, ఆయాలు,తల్లులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి ముందస్తు వేడుకలు

**ముస్తాబాద్, ఏప్రిల్ 13 ( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్తాబాద్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఎంఈఓ నిమ్మరాజిరెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అంబేద్కర్ ఆశయాలను విద్యార్థులకు వివరించి, సమానత్వం, విద్య ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుపురంలో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

# రోడ్డు భద్రతా కమిటీ ఏర్పాటు.




**వేములవాడ,ఏప్రిల్,13:ప్రజాజ్యోతి** ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ఈరోజు అనుపురం గ్రా మంలో గ్రామ సభ నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్‌స్పె క్టర్ , ట్రాఫిక్ ఆర్.ఐ మరియు ట్రాఫిక్ ఎస్.ఐ రాజు పాల్గొని గ్రామస్థులకు రోడ్డు భద్రతపై దిశానిర్దేశం చేశారుట్రాఫిక్ నియమాలపై అవగాహన: ఇటీవల జరిగిన కొన్ని రోడ్డు ప్రమాద ఉదంతాలను ఉదాహరణగా వివరిస్తూ, హెల్మెట్ ధరించడం మరియు అతివేగాన్ని నియంత్రించడం వంటి అంశాలపై అధికారులు ప్రజలను చైతన్య పరిచారు.భద్రతా ప్రతిజ్ఞ రహదారి నిబంధనలను గౌరవిస్తూ, ప్రమాద రహిత గ్రామం కోసం కృషి చేస్తామని గ్రామస్థులందరితో కలిసి అధికారులు ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘా సభ్యులకు చేపల వలలు అందజేత

**కొనరావుపేట, ఏప్రిల్.13(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలోని ముదిరాజ్ సంఘ సభ్యులకు మాజీ జెడ్పిటిసి చెన్నమనేని శ్రీకుమార్, చేపల వలలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల జీవనోపాధి అభివృద్ధికి ఇటువంటి సహాయక చర్యలు ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు చేపలవలను అందుకున్న వారు ఆనందం వ్యక్తం చేస్తూ తమ వృత్తి అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇందులో సర్పంచ్ కోలా స్వాతి ,కుమ్మరి దిలీప్ కుమార్ ,బొల్లం శ్రీనివాస్ ,మాట్ల అశోక్, రవి, సత్తయ్య ,శంకరయ్య, బాబు, రాజమల్లయ్య, రామచంద్రం, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో కరీంనగర్ బాలురు

సుల్తానాబాద్, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి): ఇంటర్మీడియట్ ఫలితాల్లో సుల్తానాబాద్ మండలం దుబ్బపల్లి శివారులోని మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాల (కరీంనగర్ బాలురు-3) విద్యార్థులు మరోసారి ప్రతిభా జెండా ఎగురవేశారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో ద్వితీయ సంవత్సరంలో శాతం 100 ఉత్తీర్ణత నమోదు చేయగా, ప్రథమ సంవత్సరంలో 95 శాతం ఉత్తీర్ణత సాధించి మెప్పించారు.

ఎంఎల్టీ విభాగంలో ఎం.డి. షాదబుద్దీన్ ప్రథమ సంవత్సరంలో 500కు 487 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచాడు. ద్వితీయ సంవత్సరంలో ఎం.డి. రహేమాన్ 1000కు 987 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించాడు. ఈటి విభాగంలో షేక్ ఇర్ఫాన్ పాషా ప్రథమ సంవత్సరంలో 500కు 493 మార్కులు సాధించగా, ఏ. అక్షిత్ రెడ్డి ద్వితీయ సంవత్సరంలో 1000కు 986మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నిలిచాడు.కళాశాల ప్రిన్సిపాల్ పోరాండ్ల చంద్రమోహన్ మాట్లాడుతూ, గత నాలుగేళ్లుగా గురుకులం వరుసగా శాతం 100 ఫలితాలు సాధిస్తూ రికార్డు కొనసాగిస్తోందని తెలిపారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారమే ఈ విజయానికి మూలమని పేర్కొన్నారు.

## పొన్నాలపల్లెలో సిసి రోడ్డు ప్రారంభించిన సర్పంచ్ పొన్నాల మహేష్

**గంభీరావుపేట ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి-);** గంభీరావుపేట మండలం

పొన్నాల పల్లి గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ పొన్నాల మహేష్ మరియు పాలకవర్గ సభ్యులు,బిజెపి మండల అధ్యక్షులు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా పొన్నాలపల్లి గ్రామంలో సీసీ రోడ్ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల కేటాయించగా పనులు పూర్తి చేసుకొని ప్రారంభించి సర్పంచ్ పొన్నాల మహేష్ మాట్లాడుతూ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ, పొన్నాల పల్లె గ్రామ అభివృద్ధి నిధులు కేటాయించుటకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి గారికి నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిసంజయ్ కుమార్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు భవిష్య వాణి సుజాత, బిక్షపతి, ప్రొఫెసర్ కనకరాజు, నాయకులు దేవరాజు ,దేవేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.






## గ్రామీణ క్రీడాకారులను.. ప్రోత్సహించేందుకే కేసీఆర్ కప్ టోర్నీ

**ఇల్లంతకుంట ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మానకొండూర్ మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ నేతృత్వంలో కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నీ నిర్వహించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు.క్రికెట్ టోర్నీ జరుగుతున్న క్రీడామైదానం వద్ద అన్నీ సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ప్రథమ బహుమతి 50000, ద్వితీయ బహుమతి 25000లు ఇవ్వడం జరుగుతుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. మండల స్థాయిలో క్రికెట్ టోర్నీ పూర్తి అయ్యాక మండల స్థాయిలో గెలుపొందిన జట్టును జిల్లా స్థాయిలో జరిగే క్రికెట్ టోర్నీకి పంపడం జరుగుతుందన్నారు.రాజిరెడ్డి, ఉడుతల వెంకన్న, గొడిసెల జితేందర్, వికృతి లక్ష్మ రెడ్డి, రడం ప్రవీణ్, పట్నం శ్రీనివాస్,సావనపెల్లి అనీల్, గొట్టేపర్తి పర్శరాం, ఎండి.సాదుల్ , ర్యాగటి రమేష్,ఎలవేని రమేష్, తూటి పర్శరాం, ఎంద్ర చందన్, వంశీ ,ఎడ్ల ప్రశాంత్ రెడ్డి,పండుగ భాస్కర్, పండుగ రాజిరెడ్డి, పట్నం మహేందర్, సిద్ధం సాగర్, బండారి మహేందర్, ఎద్దు కుమార్, ఆళ్వాల రాజు, తోటపెల్లి తిరుపతి పార్శరం పాల్గొన్నారు

## దుద్దిల్ల శ్రీపాదరావు 27వ వర్ధంతి నివాళులు

**ధర్మారం,ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు గారి 27వ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు.తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రజానాయకుడిగా శ్రీపాదరావు నిలిచారని, ఆయన ప్రజాసేవ,నిష్ఠ, నాయకత్వం నేటి తరానికి ఆదర్శమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ కుటుంబ సభ్యులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.



## హిందూ సమ్మేళన వాల్ పోస్టర్

**ఇల్లంతకుంట ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామం లోని హరిహర దేవాలయం ఆవరణలో గాలిపల్లి ఉప మండల హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు మల్లు గారి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన గోడ పత్రిక,కరపత్రం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మల్లు గారి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ అసంఘటితంగా ఉన్న హిందూ సమాజాన్ని ఏకత్రాటిపై సంఘటిత పరచాలని ఉద్దేశంతోనే హిందూ సమ్మేళన బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ నెల 19 తేదీ న ఆదివారం రోజున ఉదయం 9 గంటలకు హరిహర దేవాలయం లో సమ్మేళనం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమ్మేళనానికి హిందూ బంధువులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఖండ జాగరణ సమితి సభ్యులు ఎలిగేటి వంశీ,బత్తిని ఆంజనేయులు, తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ వెంకట రామరెడ్డి,హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ప్రధాన కార్యదర్శి కోమటి రెడ్డి శ్రీనివాస్, కోశాధికారి అయ్యన్నగారి హరికృష్ణ రెడ్డి, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి సభ్యులు చిలుముల బాలనాగచారి, మధుసూదన్ రెడ్డి, లక్ష్మణ్, మహేష్, రమణారెడ్డి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదాలు నివారించడానికి

## రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు



**ధర్మారం, ఏప్రిల్ 13(ప్రజా జ్యోతి న్యూస్):**99 రోజుల ప్రజా పాలనలో భాగంగా ధర్మారం మండలంలో రోడ్డు ప్రమాదాలను నివారించడం లక్ష్యంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా సోమవారం అన్ని గ్రామాలలో రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ధర్మారం ఎస్ఐ ఎం. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో దొంగతుర్తి,నంది. మేడారం గ్రామాలలో రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేశారు. గ్రామస్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరాన్ని వివరించారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని,హెల్మెట్ ధరించడం,మద్యం సేవించి వాహనములు నడపరాదని అన్నారు.మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు సూచించారు.మితవేగంతో వాహనాలు నడపడం వంటి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ సూచించారు. అనంతరం దొంగతుర్తి పాలకవర్గం సభ్యులు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతలు పాటించి ప్రమాదాలను నివారించాలి.



**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)**రోడ్డు భద్రతలు పాటించి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎస్సై సులువ వెంకటేష్ సూచించారు .కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల ప్రాథమిక పాఠశాలలో సోమవారం రోజున రోడ్డు ప్రమాదాలు వాటి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు . పలు సూచనలు ఇచ్చారు.. ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి. తహసిల్దార్ రాము డు. మండల విద్యాధికారి సిరిమల మహేష్ .డాక్టర్ శ్రీనివాస్. సర్పంచ్ బంగారు రమేష్ .ఆటో డ్రైవర్లు వైద్య సిబ్బంది. పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి,;**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని *అదనపు కలెక్టర్ డి.వేణు* సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా *అదనపు కలెక్టర్ డి.వేణు* సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ధర్మారం మండలం కటికనపల్లి గ్రామానికి చెందిన ఎం.డి.ఖాసిం గ్రామ శివారులో సర్వే నెంబర్ 1211/2 లోని 14 గుంటల భూమి ఆన్ లైన్ లో వేరే పేరు మీద ఉందని, అది తమ పేరు పై మళ్లీ రిజిస్టర్ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ధర్మారం కు రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన గందు రాజయ్య వీ.ఎస్.బి బ్రిక్స్ నుండి దుమ్ము ధూళి బూడిద తమ వ్యవసాయ భూమిలోకి వచ్చి కూరగాయల తోటలో పంట నష్టం కలుగుతుందని చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారుజూలపల్లి మండలం కుమ్మంకుంట గ్రామానికి చెందిన తమ్మననేని మధుకర్ యాదవ్ తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లలో రేకుల షెడ్డు నిర్మాణానికి అనుమతించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

### గంభీరావుపేట సబ్ స్టేషన్ తనిఖీ చేసిన

## టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి



**గంభీరావుపేట ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):**గంభీరావుపేట్ 33/11 కెవి సబ్ స్టేషన్ నీ తనికి చేసిని .టీజీఎన్ పీడీసీఎల్ , సి ఎం డి కర్నాటి వరుణ్ రెడ్డి సోమవారం రోజున33/11 కెవి సబ్‌స్టేషన్ స్వయంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముందుగా ట్రాన్స్కో పవర్ ఫ్యాక్టర్ మెరుగుపరచుకోవాలని సూచించారు . ఓవర్ లోడ్ ఉన్న ఫీడర్ ఉన్న వాటిని బదలాయింపు చర్యలు చేపట్టాలని , అలాగే కెపాసిటర్ బ్యాంకు లు పెట్టాలని అన్నారు . రైతులకు విద్యుత్ అంతరాయాలు కలగకుండా నిరంతరాయంగా సరఫరా అందించాలని ఆదేశించారు . అంతేకాక సబ్‌స్టేషన్ల యార్డ్ పరిసరాలను అన్నివేళలా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు . విద్యుత్ మౌలిక సదుపాయాల పై సీఎండీ చర్చిస్తూ ,వినియోగదారులకు , రైతులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలన్న సంకల్పంతో ముందుకు వెళ్లాలని చెప్పారు .




## మెడికవర్ ఆసుపత్రిని సీజ్ చేయాలి:

**కరీంనగర్ టౌన్,ఏప్రిల్ 13( ప్రజాజ్యోతి )**

జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆసుపత్రిని తక్షణమే సీజ్ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భావండ్లపల్లి యుగంధర్ మాట్లాడుతూ, మెడికవర్ ఆసుపత్రిలో వైద్య సేవలపై తీవ్ర ఆరోపణలు చేశారు. రోగులు చికిత్స కోసం వెళ్లి ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు జరుగుతున్నాయని, ప్రతి నెలలో ఇద్దరు లేదా ముగ్గురు మృతి చెందుతున్నప్పటికీ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించడం లేదన్నారు.ఆసుపత్రి భవనం నిర్మాణం సురక్షితంగా లేదని, అత్యవసర పరిస్థితుల్లో రోగులు బయటకు రావడానికి సౌకర్యాలు లేవని పేర్కొన్నారు. అలాగే పార్కింగ్ సదుపాయం కూడా సరిగా లేదన్నారు.వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, సాధారణ కారణాలను చూపిస్తూ బాధ్యత తప్పించుకుంటున్నారని విమర్శించారు. గతంలో జరిగిన మరణాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వినతి పత్రం సమర్పించిన వారిలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి చెంచాల మురళి, రఘు, చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట మండలంలో అరైవ్.. అలైవ్ కార్యక్రమం



**గంభీరావుపేట ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి);**రోడ్డుపై వెళ్లే ప్రతి వాహనదారుడు భద్రంగా.. సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వెళ్లాలని ఎస్ఐపి అనిల్ కుమార్ సోమవారం రోజున గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ మల్లు గారి పద్మ మరియు పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రతిజ్ఞ చేసి పిలుపునిచ్చారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక* 99 రోజుల కార్యాచరణలో భాగంగా పోలీస్ శాఖ, రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ నుంచి వారోత్సవాల సందర్భంగా మొదటి రోజు పోలీసుల ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం లోని ప్రతి గ్రామపంచాయతీల వ్యాప్తంగా అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎస్ఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డీజీపీ శివధర్ రెడ్డి సందేశం ప్రకారం యుద్ధాలు, వ్యాధుల ఇతర కారణాలతో ఎక్కువ మరణాలు జరగడం లేదని, రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్,వార్డు సభ్యులు ఏ గదండి స్వామి, చిలుక ప్రశాంత్, రెడ్డి మల్ల రాజనర్సు, పిట్ల శ్రీమతి, వరలక్ష్మి, ఏగదండి అర్జున్ , గ్రామస్తులు బంగ్లా రాజు గౌడ్, గౌరీ శంకర్, మల్యాల రాజ్వీర్ తో పాటు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### మహిళలకు 33% రిజర్వేషన్

## చారిత్రాత్మక నిర్ణయం:

**కరీంనగర్ టౌన్,ఏప్రిల్ 13( ప్రజాజ్యోతి )**

మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే నిర్ణయం దేశ రాజకీయాల్లో చారిత్రాత్మక మలుపుగా నిలుస్తుందని బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు, కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ అన్నారు.సోమవారం కరీంనగర్‌లోని పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళల రాజకీయ ప్రాతినిధ్య సమస్యకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పరిష్కారం చూపిందన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే 'నారీ శక్తి వందన్' బిల్లు ప్రవేశపెట్టడం హర్షణీయమని పేర్కొన్నారు.దేశ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం కీలకమని, వికసిత్ భారత్ లక్ష్యం సాధనకు మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారత అవసరమని మోదీ ప్రభుత్వం విశ్వసిస్తోందన్నారు.ఈ నేపథ్యంలో ఏప్రిల్ 15న కరీంనగర్‌లో నిర్వహించనున్న బైక్ ర్యాలీలో మహిళలు పార్టీలకు అతీతంగా పాల్గొని ప్రధాని నరేంద్ర మోదీకి మద్దతు తెలియజేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దేశ శిల్ప, గొట్టిముక్కుల ఉమారాణి, పెద్దపల్లి శ్రీలేఖ, కర్రె పద్మ, ఎన్నం లక్ష్మి, దేవసాని సరస్వతి, పొన్నం లక్ష్మి, మామిడి చైతన్య పాల్గొన్నారు.



# ఇస్రో 'యువిక'కు రాగినేడు విద్యార్థిని ఎంపిక

**వరుసగా మూడోసారి ఎంపికలతో ప్రభుత్వ పాఠశాల హ్యాట్రిక్**

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి;**

పెద్దపల్లి మండలంలోని రాగినేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఇల్లందుల శ్రీ నిత్య ఇస్రో నిర్వహించే 'యువిక-2026' (యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రామ్) కు ఎంపికైంది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ నిర్వహించే ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుంచి కేవలం 10 మంది విద్యార్థులకు మాత్రమే అవకాశం లభించగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి



శ్రీ నిత్య ఏకైక విద్యార్థినిగా ఎంపిక కావడం విశేషంగా నిలిచింది.

శ్రీ నిత్య (తండ్రి: అంజిబాబు) ప్రస్తుతం రాగినేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. హైదరాబాద్‌లో 15 రోజుల పాటు నిర్వహించే యువిక వర్క్‌షాప్‌లో ఆమె పాల్గొననుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అంతరిక్ష శాస్త్రం, ఉపగ్రహాల నిర్మాణం, శాస్త్రీయ పరిశోధనలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.

ఇదిలా ఉండగా రాగినేడు ప్రభుత్వ పాఠశాల నుంచి ఇస్రో యువిక కార్యక్రమానికి వరుసగా మూడోసారి విద్యార్థులు ఎంపిక కావడం విశేషంగా మారింది. ఈ హ్యాట్రిక్ విజయంతో పాఠశాల జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ విజయానికి కృషి చేసిన గైడ్ టీచర్ జగదీశ్వర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందాన్ని గ్రామ పంచాయతీ సభ్యులు అభినందించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సోమ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రతిభలో ఏమాత్రం తక్కువ కాదని మరోసారి రుజువైందన్నారు. రాగినేడు పాఠశాల విద్యార్థులు విద్యారంగంలోనే కాకుండా ఇంటర్మీడియట్ పరీక్షల్లో కూడా మంచి ఫలితాలు సాధిస్తూ గ్రామానికి పేరు తెస్తున్నారని తెలిపారు. శ్రీ నిత్య సాధించిన ఈ విజయం గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు.



## అంబేద్కర్ జయంతి వేడుకల ఏర్పాట్ల ను పరిశీలించిన ఆర్జీ-3 జీఎం

**రామగిరి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి) :**డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ప్రాంతాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న వేడుకల ఏర్పాట్లను సోమవారం రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ పరిశీలించారు. స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించిన ఆయన, నిర్దేశించిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేడుకలకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశిస్తూ, ఉద్యోగులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు మరియు పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఎస్వోటుజిఎం బి.వి. సత్యనారాయణ, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ ఎస్సీ లైజన్ ఆఫీసర్ జి. మహేష్‌తో పాటు అధికారులు వి. సునీల్ ప్రసాద్, షబ్బీరుద్దీన్, రాజేశం, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులు బత్తుల శంకర్, అంకూస్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గుట్టలను కాపాడండి..

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి;-**

పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా సహజ వనరులైన గుట్టలను అక్రమార్కుల నుంచి రక్షించాలని జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో అదరపు కలెక్టర్ దాసరి వేణుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వామి వివేక్ పటేల్ మాట్లాడుతూ జిల్లాలో మట్టి మాఫియా ఆగడాలు మితిమీరిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గుట్టలు అక్రమార్కుల ధనదాహానికి కరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని రోజులుగా అనుమతులు లేకుండానే ,రాత్రీ పగలు తేడా లేకుండా వివిధ గ్రామాల శివారుల్లోని గుట్టల భూములను అక్రమార్కులు లక్ష్యం చేసుకొని కొల్లగొడుతున్నారని తెలిపారు. రేయింబవళ్లూ పొక్లెయిన్లు, పెద్ద యంత్రాలతో తవ్వుతూ టిప్పర్లు, ట్రాక్టర్లు ద్వారా నిర్భయంగా రవాణా చేస్తున్నారన్నారు. మట్టి రవాణా చేయాలంటే క్యూబిక్ మీటర్ల చొప్పున ప్రభుత్వానికి నిర్ణీత రుసుం చెల్లించాలి. దరఖాస్తు ఆధారంగా రెవెన్యూ,



గనులశాఖ అధికారులు పరిశీలించి అనుమతులు జారీ చేయాలి. కానీ జిల్లాలో ఇలాంటివేవీ అమలు కావడం లేదని, ఆయా గ్రామాల ప్రజలు మట్టి తవ్వకాలను అడ్డుకుంటున్న యంత్రాంగం పట్టించుకోవడం లేదని విమర్శించారు. పర్యావరణానికి ముప్పు కలిగిస్తూ అక్రమ తవ్వకాలతో అటవీ ప్రాంతాల్లోని గుట్టలు, ఎత్తయిన ప్రదేశాలు మాయమవుతున్నా అధికారులు మామూళ్ళ మత్తులో చూసి చూడనట్లు వ్యవహరిస్తునరని ఆరోపంచారు. రేయింబవళ్లూ యంత్రాల శబ్దాలు, మట్టి రవాణాతో వన్యప్రాణులు, ఇతర అటవీ జంతువులు తమ ఆవాసాలను కోల్పోతున్నాయన్నారు. స్వామి వివేక్ పటేల్ తో పాటు బీసీ జాక్ రాష్ట్ర కో కన్వీనర్ కోమటిపల్లి రాజేందర్ నేత తదితరులు ఉన్నారు.

## ప్రజల కోసం నిలబడి ప్రాణత్యాగం చేసిన ప్రజా నాయకుడు శ్రీపాద

**- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల.తిరుపతి యాదవ్**

**రామగిరి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి) :**

ప్రజల కోసం నిలబడి ప్రాణత్యాగం చేసిన ప్రజా నాయకుడు దుద్దిళ్ళ. శ్రీపాదరావు అని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల.తిరుపతి యాదవ్ అన్నారు. మండలంలోని రామయ్యపల్లె స్టేజ్ వద్ద ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 27వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి, బేగంపేట గ్రామంలోని శ్రీపాదరావు చిత్రపటానికి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల



తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క, కొమురయ్య గౌడ్ తదితరులు పాల్గొని శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల కోసం చివరి శ్వాస వరకు పోరాడిన నాయకుడిగా శ్రీపాదరావు నిలిచారని, ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అజాత శత్రువుగా రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆయన ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడిగా ఆయనను స్మరించుకుంటూ, ఆయన ఆశయ సాధనకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బావు రాజమల్లు, మాజీ సర్పంచ్ దేవునూరి రజిత శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ ఎల్ల రామ్మూర్తి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం, బీసీ సెల్ అధ్యక్షుడు బండారి సదానందం, యూత్ కాంగ్రెస్ నాయకులు మోత్కూరి అవినాష్, మాజీ ఉపసర్పంచ్ మొగిలి నరేష్, కన్నూరి ఓదెలు, కెక్కర్ల స్వరూప, అరెల్లి విజయ, రేణుక, రజిత, దేవునూరి రాజేష్, అరెల్లి మహేందర్ గౌడ్, కన్నూరి కర్ణాకర్, సతీష్ (బిల్లా) తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతపై అప్రమత్తంగా ఉండాలి



**పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి;**జిల్లాలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఎండ వడదెబ్బ (హీట్ వేవ్) నుంచి జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి సూచించారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. బయటకు వెళ్లే సమయంలో తలపై గుడ్డ లేదా టోపీ ధరించడం, గొడుగు వాడడం మంచిదని సూచించారు. తరచుగా నీరు, ఓఆర్ఎస్ ద్రావణం, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి ద్రవాలు తీసుకోవాలని చెప్పారు. తేలికపాటి, పలుచని, లేత రంగు దుస్తులు ధరించడం ద్వారా ఎండ ప్రభావం తగ్గుతుందని పేర్కొన్నారు.వడదెబ్బ లక్షణాలుగా అధిక జ్వరం, తలనొప్పి, తల తిరగడం, వాంతులు, అలసట, చర్మం ఎర్రబడడం, చెమటలు ఆగిపోవడం వంటి సమస్యలు కనిపిస్తాయని తెలిపారు. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందాలని సూచించారు.



## మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న కళ్యాణ్ కుటుంబాన్ని పరామర్శించిన

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి;**ఓదెల మండలం కొమిరే గ్రామానికి చెందిన మిట్టపల్లి కళ్యాణ్ కుమార్ ఉన్నత చదువులు చదివి చదువుకు తగ్గ ఉద్యోగం రాలేదని మనస్థాపానికి గురి చెంది గత నాలుగు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకోవడం జరిగింది విషయం తెలిసిన వెంటనే దాసరి ఉష గారు గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కళ్యాణ్ చిన్నవయసులోనే తన తల్లిదండ్రులకు తీరని కడుపుకొత మిగిల్చి వెళ్లారని కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ గ్రామాలలో యువతి యువకులు ఎలాంటి మనస్థాపానికి గురి చెందకూడదని వారికి ధైర్యం చెప్పారు

## అంబేద్కర్ జయంతి ఉత్సవ సభకు ఆహ్వానం

**పెద్దపల్లి, ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి;** ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 14న అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించనున్న ఉత్సవ సభను జయప్రదం చేయాలని అంబేద్కర్ ఉత్సవ కమిటీ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ మామిడిపల్లి బాపయ్య డప్పు కొడుతూ, ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ కొంకటి లింగమూర్తి పాటలు పాడుతూ వాడవాడల్లో ప్రచారం నిర్వహించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమాన్ని కుక్క అశోక్, కుక్క శ్రావణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ప్రధాన కార్యదర్శి తాండ్ర సదానందం, కలవల మల్లేష్, బొసెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రంగా.. సామాజిక బాధ్యతగా రోడ్డుపై వెళ్లాలి

(మొదటి పేజీ తరువాయి)



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పోలీస్ శాఖ, రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వారోత్సవాల సందర్భంగా మొదటి రోజు పోలీసుల ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో సోమవారం అరైవ్..అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు.
ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డీజీపీ శివధర్ రెడ్డి సందేశం ప్రకారం యుద్ధాలు, వ్యాధుల ఇతర కారణాలతో ఎక్కువ మరణాలు జరగడం లేదని, రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు. ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలని, కార్లలో తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, మేజర్లకే జాగ్రత్తలు చెపుతూ వాహనాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు వీధిన పడుతున్నాయని, ప్రతి వాహనదారుడు ఇంటి నుంచి వెళ్లింది మొదలు ఇంటికి వచ్చే వరకూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారని వివరించారు. సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఇటీవల డీ అడిక్షన్, కౌన్సెలింగ్ కేంద్రం ప్రారంభించామని తెలిపారు. యువత, విద్యార్థులు ఆటలు ఆడాలని.. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనే సీఎం కప్ పేరిట 40 విభాగాల్లో పోటీలు నిర్వహించామని గుర్తుచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు 300 కోట్ల జీరో టికెట్లపై ప్రయాణం చేసి..రూ. 10వేల కోట్లు ఆదా చేశారని తెలిపారు. రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, రూ. 2 లక్షల లోపు రుణ మాఫీ చేశామని గుర్తు చేశారు. ఇండ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, వేములవాడ నియోజకవర్గంలో ఎల్లంపల్లి ప్రాజెక్ట్ లో భాగంగా వివిధ నీటి పారుదల ప్రాజెక్ట్ ల పనులు కొనసాగుతున్నాయని, మల్కపేట ప్రాజెక్ట్ నుంచి నీటి సరఫరా చేశామని తెలిపారు. నూతన రేషన్ కార్డులు ఇస్తున్నామని, నూతన కుటుంబ సభ్యుల పేర్లు నమోదు అవుతున్నాయని వెల్లడించారు. రేషన్ కార్డ్ లు ఉన్న అందరికీ సన్న బియ్యం ఇస్తున్నామని, రాష్ట్రంలో 86 శాతం మందికి పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు.

**రాష్ట్రంలో మొదటి స్థానం..**

రాష్ట్రంలో ఆంజనేయ స్వామి గుడి లేని ఊరు ఉండదని.. ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు ఉండదని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక ప్రణాళిక..ఆచరణ కార్యక్రమాలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయిన జాబితాలో జిల్లా మొదటి స్థానంలో ఉందని కొనియాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. నిజామాబాద్ గ్రామంలో 44 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, లబ్ధిదారులకు రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం ఇస్తున్నామని వెల్లడించారు. త్వరలో ఇందిరా ఆత్మీయ భరోసా.. బీమా పథకం అమలు చేయనున్నామని పేర్కొన్నారు. వృద్ధుల సంక్షేమానికి చట్టం తీసుకువచ్చామని, త్వరలో కొత్త పెన్షన్లు ఇస్తామని చెప్పారు.
కార్యక్రమంలో కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్ళపల్లి ప్రభాకర్, గ్రామ సర్పంచ్ సింగం శ్రీహరి, సర్పంచులు బోయిని దేవరాజ్, వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి )**

ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వడం లేదని, రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా వెంటనే వరికొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని, రాష్ట్రంలో ఉన్న పెండింగ్ భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ డిమాండ్ చేశారు. రెండవ రోజు ముకుంద లాల్ మిశ్రా భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా 9వ మహాసభల ముగింపు ఉపన్యాసం ఇచ్చారు. వరి ధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభించకుంటే అకాల వర్షాల వల్ల పంట దెబ్బతినే అవకాశం ఉందని వెంటనే కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం మరింత ఆలస్యం అయితే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలనీ డిమాండ్ చేశారు. వరి ధాన్యం కూడా రోడ్లు పై కుప్పలు పోసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కోసం రైతులు ఎదురుచూపులు చూస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి పోర్టల్ లో రైతులు ఎదురు కొంటున్న సమస్యలు పరిష్కారం చేసి పట్టాదారు రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వర్ణ వెంకటరెడ్డి, మిల్కూరి వాసుదేవరెడ్డి, జిల్లా ఆఫీస్ బేరర్స్ వి.రాజిరెడ్డి, గుండేటి వాసుదేవ్, జూనూతుల జనార్ధన్ రెడ్డి, బాసిర సంపత్ రావు, శీలం అశోక్, సిహెచ్ రాములు, కే అరుణ, ఆర్.ఉమారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి, శ్రీకాంత్, స్వప్న, నూనె శేఖర్ ధనలక్ష్మి, మండలాల నాయకులు, మహాసభల ప్రతినిధులు 107 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

## హామీ పనుల్లో రూ.7.14 లక్షల అక్రమ చెల్లింపులు..?

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 13 ప్రజాజ్యోతి:**

పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామపంచాయతీ పరిధిలో అమలవుతున్న ఉపాధి హామీ పథకం (MNREGS) పనుల చెల్లింపుల్లో రూ.7,14,106 మేర అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని ప్రజావాణి ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన శ్రీరాముల సాయి ప్రణయ్ ఆధ్వర్యంలో స్థానికులు అధికారులకు ఫిర్యాదు అందజేశారు. గత ఐదు సంవత్సరాలుగా గ్రామంలో నిర్వహించిన ఉపాధి హామీ పనుల్లో అనేక అవకతవకలు జరిగినట్లు ప్రాథమిక సమాచారం ఆధారంగా గుర్తించామని వారు తెలిపారు. గ్రామంలో నివాసం లేని కుటుంబాలకు జాబ్ కార్డులు నమోదు చేయడం, కూలి పనికి వెళ్లని వ్యక్తుల పేర్లపై తప్పుడు మాస్టర్లు నమోదు చేసి చెల్లింపులు చేయడం జరిగిందని ఆరోపించారు. అలాగే ఆర్థికంగా బలంగా ఉండి ఇతర పనులు చేసుకుంటున్న వారి పేర్లపై కూడా జాబ్ కార్డులు తీసి చెల్లింపులు చేసినట్లు పేర్కొన్నారు.



## ఇచ్చిన హామీ నెరవేర్చిన సర్పంచ్

-కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామంలో సర్పంచ్ కొంకెటి రవి తన సొంత డబ్బులతో వైకుంఠ రథాన్ని అందజేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానకొండూర్ నియోజకవర్గం శాసనసభ్యుడు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కంపల్లి సత్యనారాయణ గారు వైకుంఠ రథాన్ని ప్రారంభించారు సర్పంచ్ మాట్లాడుతూ నన్ను ఆశీర్వదించి గెలిపించిన రాజాపూర్ గ్రామ ప్రజలకు మరెన్నో సేవలు చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య తిరుపతి గౌడ్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## శివాలయ పునర్నిర్మాణానికి భారీ విరాళం

**ఇల్లందకుంట, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండలంలో శతాబ్దాల చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన పురాతన శివాలయానికి కొత్త జీవం పోసే పవిత్ర కార్యక్రమం కొనసాగుతోంది. శివాలయ కమిటీ ఆధ్వర్యంలో పునర్నిర్మాణ నిధుల సేకరణ ఉద్యమం ఊపందుకుంది.ఈ శుభ సందర్భంగా స్థానిక ప్రముఖులు, సమాజ సేవకులు అయిన పాడి ఉదయానందన్ రెడ్డి రూ. 25,000 (ఇరవై ఐదు వేల రూపాయలు) విరాళంగా అందజేసి ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా శివాలయ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ "మా మండలంలో యుగాలుగా నిలిచిన ఈ పవిత్ర శివాలయం పునర్నిర్మాణం మా అందరి కల. ఉదయానందన్ రెడ్డి ముందుకు వచ్చి విరాళమివ్వడం మాకు అత్యంత స్ఫూర్తిదాయకం. ఇది మిగిలిన దాతలకూ మార్గదర్శకంగా నిలుస్తుంది" అని తెలిపారు. విరాళం అందజేసిన సందర్భంగా పాడి ఉదయానందన్ రెడ్డి



మాట్లాడుతూ "ఇది కేవలం డబ్బు కాదు — మన సంస్కృతి, సంప్రదాయాన్ని కాపాడాలనే నా భక్తి భావానికి నిదర్శనం. ఈ ఆలయంతో మా తరాలకు అనుబంధం ఉంది. అందుకే పవిత్ర కార్యక్రమంలో నా వంతు సహాయం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు, ఇల్లందకుంట గ్రామ సర్పంచ్ దార సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు

## విష సర్పం కాటు వేసి. చికిత్స పొందుతూ కూలి మృతి

**కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .పందిళ్ళ గ్రామానికి చెందిన .పట్నం లెనిన్ .అనే యువకుడు. రోజువారి కూలి పని చేసి కుటుంబాన్ని పోషించేవాడు. వంట కొరకు కట్టెలను తీస్తుండగా. ఆదివారం సాయంత్రం విష సర్పం కాలుకు కాటు వేసింది .అది గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం మండల కేంద్రంలో గల ఆసుపత్రిలో చేర్పించారు. ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు. మెరుగైన వైద్యం కొరకు పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి .సోమవారం రోజున మృతి చెందాడు. మృతుడి భార్య పట్నం వనిత. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా. కేసు నమోదు చేసి శవాన్ని పోస్ట్మార్టం నిమిత్తం పంపించినట్లు పోలీసులు తెలిపారు.

## ధర్మారంలో హైమాస్ లైట్ ప్రారంభోత్సవం

**కొనరావుపేట, ఏప్రిల్.13(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో అంబేద్కర్ రోడ్డు ప్రక్కన ఏర్పాటుచేసిన హైమాస్ లైట్ ను సోమవారం రోజున సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ, ప్రారంభించి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో రాత్రి వేళల్లో వెలుగు పెరగడంతో భద్రత మెరుగుపడుతుందని తెలిపారు .ముఖ్యంగా ప్రజలు విద్యార్థులు రాత్రి సమయంలో సౌకర్యంగా సంచరించేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు మరియు బోధి యూత్ అసోసియేషన్ సభ్యులు ఈ సదుపాయం కల్పించినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా పారిశ్రామికవేత్తల సాధికారతే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ - 13 ప్రజాజ్యోతి;**మహిళలు స్వయం శక్తితో ఎదిగి పారిశ్రామికవేత్తలుగా రాణించేలా ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని *జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష* సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో *ఏప్రిల్ 14న ఉదయం గం.1100లకు ఐటి, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు 'వీ హబ్ (WE HUB) మహిళా నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని' ప్రారంభించనున్నట్లు తెలిపారు.*

ఈ కేంద్రం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఆదాయ మార్గాలను మెరుగుపరుచుకొని స్వంత వ్యాపారాలు ప్రారంభించేందుకు అవసరమైన శిక్షణ అందించబడుతుందని తెలిపారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్‌లో గుర్తింపు వచ్చేలా బ్రాండింగ్, ప్యాకేజింగ్, నాణ్యతా ప్రమాణాలపై నిపుణులచే అవగాహన కల్పించబడుతుందని పేర్కొన్నారు.అలాగే ఉత్పత్తులను సమర్థవంతంగా విక్రయించడానికి అవసరమైన మార్కెటింగ్ నైపుణ్యాలు, పోటీ పరిస్థితులను ఎదుర్కొనే విధానాలపై కూడా శిక్షణ అందించబడుతుందని తెలిపారు. గృహిణులతో పాటు డిగ్రీ, బీటెక్ చదువుతున్న విద్యార్థినులకు సాఫ్ట్ స్కిల్స్ మరియు ఉపాధి నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని వివరించారు.మహిళలు కేవలం ఉత్పత్తుల తయారీదారులుగానే కాకుండా, వాటిని మార్కెట్ చేసే స్థాయికి ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, కళాశాలల విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.



## అంబేద్కర్ జయంతి పోస్టర్ ఆవిష్కరణ

**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 13 ప్రజా జ్యోతి;**

పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో ఈనెల 14న జరగనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను గ్రామ ఉప సర్పంచ్ సుద్దాల స్రవంతి వెంకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ ఒక వర్గానికి లేదా ఒక్కరికి చెందిన వ్యక్తి కాదని, మతాలకు, కులాలకు అతీతంగా అందరి కోసం పనిచేసిన మహానుభావుడని అన్నారు. పెద్దపల్లిలో నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవ సభకు గ్రామ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ మామిడిపల్లి బాపయ్య, వైస్ చైర్మన్లు తాండ్ర సదానందం, కొంకటి లింగమూర్తి, కే. అశోక్, డెంటల్ డాక్టర్ సుద్దాల పరుశురాం, అరికెళ్ల సది, అగ్గిమల్ల లింగయ్య, నెరవట్ల రాజయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**చొప్పదండి, ఏప్రిల్ 13 ( ప్రజాజ్యోతి):** రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్లను ఆదివారం చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగు గంగాధర, చొప్పదండి మండల కేంద్రాలలో ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాలకు మండలాల నుండి అంబేద్కర్ వాదులు, దళిత, బహుజనులు హాజరయ్యారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభాధ్యక్షులు ఎలుక ఆంజనేయులు,మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య,జిల్లా అధ్యక్షులు కాడే శంకర్, జక్కుల బాబు, దామెర సత్యం, దండి రవీందర్, తాళ్ల శ్రీనివాస్, చొప్పదండి పట్టణ అధ్యక్షుడు సంబోజీ సునీల్,కునుమల్ల చంద్రయ్య, కనమల చందు, బాబు పల్నాటి చంద్రయ్య, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



## నవోదయలో సీటు సాధించిన నాగారం విద్యార్థినికి సన్మానం

**కొనరావుపేట, ఏప్రిల్.13(ప్రజాజ్యోతి)**కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన మెండే దివ్యశ్రీ,అలాగే నిన్న వెలువడిన ఇంటర్ ఫలితాలలో మొదటి సంవత్సరం బైపిసి లో ప్రథమ స్థానం లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అప్పల శృతి, కీసరి ఒజశ్విని,లను సర్పంచ్ అప్పల నాగభూషణం, ఆధ్వర్యంలో విద్యార్థులను షాల్వాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. విద్యార్థిని విద్యార్థులు కృషి పట్టుదలతో ఈ విజయాన్ని సాధించారని కొనియాడారు. గ్రామంలోని ఇతర విద్యార్థులు కూడా ఆమెను ఆదర్శంగా తీసుకొని చదువులో ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సహకారం వల్లే ఈ విజయాన్ని సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కైతోజి కీర్తన, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి అంగన్వాడి టీచర్ తీగల అంజలి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఆసరా పెన్షన్లను నిలిపివేస్తున్న బ్యాంకర్లపై చర్యలు తీసుకోవాలి

**, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లబ్ధిదారుల ఆసరా పెన్షన్లను నిలిపివేస్తున్న బ్యాంకర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణతో కలిసి ఆయన కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న రుణాలను పెన్షనర్ల ఖాతాలకు బదిలీ చేయడం నిబంధనలకు విరుద్ధం. ఆసరా పెన్షన్ దారులు ,ఇతర కుటుంబ సభ్యులు తీసుకున్న లోన్లకు పెన్షనర్లను బాధ్యులను చేస్తూ వారి ఖాతాలను 'ఫ్రీజ్' చేయడం అన్యాయం.దీనివల్ల వృద్ధులు, వికలాంగులు, వితంతువులు కనీసం మందులు, ఆహారం కొనుక్కోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కాగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించారు. జిల్లావ్యాప్తంగా బ్యాంకర్లు నిలిపివేసిన పెన్షన్ ఖాతాలను గుర్తించి, వాటిని వెంటనే పునరుద్ధరించడానికి ప్రత్యేక 'డ్రైవ్' నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పెన్షన్ ఖాతాలను నిలిపివేయవద్దని స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశారు.బీజేపీ నాయకుల చొరవతో కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడంతో, కరీంనగర్ జిల్లావ్యాప్తంగా నిలిచిపోయిన వేలాది మంది పెన్షన్లు తిరిగి పంపిణీ కానున్నాయి.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల హవా

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)**జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కళాశాల లలో, సెస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మాత్రమే మార్కులు మరియు సగటు ఉత్తీర్ణత శాతంలో టాప్ గా నిలిచింది ఇంటర్ ఫలితాల్లో సెస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మరోసారి టాపర్ గా నిలిచింది, జిల్లా టాపర్ గా P.స్నేహిక 990 (MPC) మార్కులతో ద్వితీయ సంవత్సరం లో రాష్ట్ర స్థాయి ర్యాంక్ తేవడం గమనార్హం, గతంలో 980 మార్కులు ఉన్న ర్యాంక్ ను అదిగమించి ఈసారి 990 మార్కులు సాధించి కళాశాలకే వన్నె తెచ్చింది, ఇది రాష్ట్ర స్థాయి ర్యాంక్ లతో సమానం, అలాగే BPC మొదటి సంవత్సరంలో J.క్రిష్ణవేణి 440 మార్కులకుగాను 435 సాధించి టాపర్ గా నిలిచింది, వీరితో పాటు సెకండియర్ లో K.అఖిల 985, సెకండ్ టాపర్ గా నిలిచింది, బైపిసి లో G.రాజశ్వని 971, L.సుష్మిత 969, సాధించారు. CEC గ్రూప్ లో G.శివాని 943, K.అఖిల 757, HEC గ్రూప్ లో ఖాతిజ ఫలక్ 672, సాధించారు.

## ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ పెట్టుకోవాలి

**ఎలిగేడు ఎస్ ఐ మధుకర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 13** ఎలిగేడు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ పెట్టుకోవాలని ఎలిగార్డ్ ఎస్సై మధుకర్ అన్నాడు సోమవారం ఎలిగాడు ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ ప్రమాదవశత్తు జరిగే ప్రమాదాల వల్ల హెల్మెట్ ఉంటే ప్రాణాలు దక్కించుకోవచ్చు అని అన్నారు యువత ఫ్యాషన్ కి పోకుండా హెల్మెట్ పెట్టుకొని ప్రయాణాలు చేయాలని సూచించారు అజాగ్రత్త వల్ల ప్రాణాలు పోగొట్టుకోవద్దు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై మధుకర్ సర్పంచి మారం కొమురయ్య యాదవ్ వార్డు సభ్యులు యువకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ కుటుంబం ఆత్మీయ సన్మానం

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రోజు పదిన్నర గంటలకు కొత్తగా నియామకం కాబడిన ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముష్కం దత్తాత్రే గౌడును ఎల్లారెడ్డిపేటకు చెందిన కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకుడు జిల్లా ప్రధాన కార్యదర్శి వంగా గిరిధర్ రెడ్డిని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ కుటుంబం ఆత్మీయ సన్మానాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడిగా సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సేవా భావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తకు ఉన్నత పదవులు ఆశించవచ్చునని దీనికి చక్కటి ఉదాహరణ వంగ గిరిధర్ రెడ్డి, దత్తాత్రేగౌడ్ మనకు ఆదర్శం కాబట్టి మన పార్టీ చేసే ప్రతి పనిని ప్రజల్లోకి తీసుకు వెళ్ళినప్పుడు తప్పక గుర్తింపు వస్తుందని పార్టీ కూడా గుర్తిస్తుందని ఈ సందర్భంగా మాట్లాడారు .మండల సర్పంచ్ల ఫోరం కన్వీనర్ దొమ్మాట నరసయ్య మాట్లాడుతూ పార్టీలో పని చేసే వారిని ప్రభుత్వం తప్పక గుర్తిస్తుందని అన్నారు ।ప్రజలకు సేవలు అందించే మార్గదర్శకంగా పార్టీకి బలోపే చేయడానికి ఉపయోగపడతారని అన్నారు. ఏఎంసి అధ్యక్షురాలు సహారా బేగం సుడిది రాజేందర్ బాల్రెడ్డి గుర్రపు రాములు శ్రీనివాస్ గ్రామాల నుంచి వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఊరట : ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 13 ప్రజా-జ్యోతి;**పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఒక గొప్ప ఊరటగా నిలుస్తోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎనిమిదవ పోషణ పక్షం-2026 కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం తరపున సీమంతం నిర్వహించి ఆశీర్వదించారు. అనంతరం 304 మంది అంగన్వాడీ టీచర్లకు రూ.42.28 లక్షల విలువ గల స్మార్ట్‌ఫోన్లను పంపిణీ చేశారు. అలాగే 13 మంది దివ్యాంగులకు రూ.8.60 లక్షల విలువ గల ల్యాప్‌టాప్స్, ట్యాబ్స్ అందజేశారు. నియోజకవర్గంలోని 513 మంది లబ్ధిదారులకు రూ.1.62 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో అన్ని రకాల వసతులు, నిపుణులైన వైద్యులు, తగిన మందులు అందుబాటులో ఉండడంతో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ప్రజలు మాత శిశు సంక్షేమం సహా ఇతర వైద్య సేవలకు జిల్లా ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవసరమైతే హైదరాబాద్‌లోని Nizam's Institute of Medical Sciences లో మెరుగైన వైద్య సేవలు అందించే బాధ్యత తనదేనని చెప్పారు. అంగన్వాడీ టీచర్లు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం స్మార్ట్‌ఫోన్లు అందజేస్తోందని తెలిపారు. గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెరగడానికి టీచర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ఇప్పటికే వారు నిబద్ధతతో పనిచేస్తూ మాత శిశు సంక్షేమానికి తోడ్పడుతున్నారని అన్నారు. గ్రామస్థాయిలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేరవేయడమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ జిల్లా అధికారి వేణుగోపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్లు ముస్కాన్ నాజ్ నయ్యర్, అంతటి పుష్పలత, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఆర్ ఈజీ ఎస్ నిధులతో భూమి పూజ

**వేములవాడ,ఏప్రిల్,13:ప్రజాజ్యోతి** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కృషితో చందుర్తి మండలం రామారావు పల్లె గ్రామంలో ఎన్ ఆర్ ఈజీఎస్ నిధుల నుండి గ్రామ సర్పంచ్ నరాగుల వాణి గంగస్వామి మరియు వారి పాలక వర్గం ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మొకిలే విజేందర్, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, యువ మోర్చా మండల అధ్యక్షులు మోత్కుపల్లి రాజశేఖర్ మండల ప్రధాన కార్యదర్శి పెరిక గంగరాజు మండల ఉపాధ్యక్షులు గడిగొప్పుల జీవన్, బిజెపి నాయకులు, మహేందర్ రెడ్డి, ఎన్గల్ ఉప సర్పంచ్ జిలేందర్,, గణేష్, మారుపాక దేవయ్య, గంగిపల్లి మల్లేశం, రంజిత్, సిర్రం తిరుపతి, అజ్మీరా రవి నాయక్,పల్లి ప్రశాంత్ నాయకులు పాల్గొన్నారు

## ప్రజా పాలనలో భాగంగా రహదారి గుంతల పూడిక



**వీణవంక, ఏప్రిల్ 13 ( ప్రజాజ్యోతి )**వీణవంక మండలంలో ప్రజా పాలన కార్యక్రమాల భాగంగా జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీ నారాయణ, ఎస్ఐ తిరుపతి సమక్షంలో ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను మట్టితో పూడ్చే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం రోడ్ సేఫ్టీ కమిటీ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా సీఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు మండలంలో ఆరు రోజులపాటు ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించి సమీప ఆసుపత్రికి తరలించేందుకు ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మండలంలోని ప్రతి గ్రామంలో రోడ్ సేఫ్టీ కమిటీ చురుకుగా పనిచేస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూదరి రమ్య అనిల్, గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన ఎం ఆర్ ఓ బాధ్యతలు స్వీకరణ

ఇల్లంతకుంట ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి)రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల ఎం ఆర్ ఓ గా బదిలీ పై వచ్చిన సురేష్ సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ పనిచేసిన ఎం ఆర్ ఓ ముస్తాబాద్ కి బదిలీ అయ్యారు సురేష్ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో డి సెక్షన్ సూపరిండెంట్ గా పనిచేసి బదిలీ పై ఇల్లంతకుంట కు వచ్చారు ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఎం ఆర్ ఓ కు స్వాగతం పలికారు

## పోస్టర్ ఆవిష్కరణ... న్యాత నవీన్.



**వేములవాడ,ఏప్రిల్,13:ప్ర-జాజ్యోతి** వేములవాడ నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, ఏప్రిల్ 18న హైదరాబాద్‌లోని ధర్మచౌక్, ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించిన వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర విప్ ఆది శ్రీనివాస్ ఏప్రిల్ 18 వ తారీఖున తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది. ట్రంప్-ఆదాని-మోదీ మధ్య జరుగుతున్న వ్యాపార ఒప్పందాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ ఈ పోరాటాన్ని చేపడుతోంది.రానున్న రోజుల్లో దేశ ప్రజలు ఈ విధానాలకు గట్టి సమాధానం ఇస్తారని, ప్రజాస్వామ్య విలువలను కాపాడే నాయకత్వానికి మద్దతు పెరుగుతోందని పేర్కొన్నారు. ఇటువంటి ప్రజావ్యతిరేక విధానాలను యూత్ కాంగ్రెస్ ఎప్పటికీ సహించబోదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొడగాని వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంఘ స్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరం రాకేష్, కౌన్సిలర్ అన్నారపు శ్రీనివాస్, ముకుంద రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ, నాగం మురళి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఎన్నారపు సాగర్, పసుల అనూక్, సందెల శేష్‌కుమార్, అక్కి సునీల్, ఇర్ఫాన్ షేక్, మల్లారం రాజేందర్, గస్కంటీ అశోక్, మ్యాధరి జాన్, సన్నీ, అశోక్, విశ్వాస్, తదితర యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

మొలంగూర్ లో తెలంగాణ

## ప్రజా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన,

**శంకరపట్నం, ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మొలంగూర్ గ్రామంలో చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ సిపి గౌస్ అలాం సార్ హుజురాబాద్ ఏసిపి మాధవి మేడం హుజురాబాద్ సిఐ పులి వెంకట్ ఎస్సై శేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ ప్రజలకు ట్రాఫిక్ నిబంధన అవగాహన గురించి మరియు రోడ్డు ప్రమాదాలు మరియు ప్రతి వార్డులో రోడ్డు భద్రత ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు రోడ్డు భద్రతలో హెల్మెట్ ధరించడం సీట్ బెల్ట్ ధరించడం ట్రాఫిక్ నియంత్రణ పాటించడం పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూదరి రాజు, గుడాటి పల్లె సర్పంచ్ అనూష భాస్కర్, మేడుదుల నాగలక్ష్మి ఐలయ్య ఉప సర్పంచులు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

**చొప్పదండి, ఏప్రిల్ 13 (ప్రజా జ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా అరైవ్ లైవ్ కార్యక్రమం చొప్పదండి మండలంలో సోమవారం నిర్వహించారు. చొప్పదండి పట్టణంతోపాటు, మండల పరిధిలోని 11 గ్రామాల్లో పోలీసులు , గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాల వారీగా గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసి ప్రజలు, యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఆయా గ్రామ సభల్లో ఎస్సై నరేష్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ వాహన దారులు విదిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని అన్నారు. ట్రిపుల్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయరాదని, తల్లిదండ్రులు మైనర్లు అయిన తమ పిల్లలకు వాహనాలు అప్పగించవద్దని సూచించారు. పోలీస్ అధికారులు ప్రజాప్రతినిధులు, ప్రజలు ,యువత అందరితో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.చొప్పదండి పట్టణం తో పాటు రుక్మపూర్, చాకుంట, కొలిమికుంట, కాట్నపల్లి, గుమ్లాపూర్, ఆర్నకొండ, రాగంపేట్, భూపాలపట్నం వెదురుగట్ట గ్రామాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

## రాజాపూర్ గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవాలయ భూమి పూజ,

**శంకరపట్నం, ఏప్రిల్ 13( ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన మానకొండూరు శాసనసభ్యుడు టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ బసవయ్య గౌడ్ తిరుపతి గౌడ్ సర్పంచ్ కొంకటి రవి ఉప సర్పంచ్ తిరుమల్ రెడ్డి మాజీ సర్పంచులు ఉప సర్పంచులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వరి ధాన్యం కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేపట్టాలి



**మంథని, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** **మంథని:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్ళు చేపట్టాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ విజయరమణ రావు, రామగుండం శాసన సభ్యులు ఠాకూర్ మక్కా సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, టీజీఈఆర్సీ సలహాదారు శశిభూషణ్ కాచే, ఆర్టిఐ మెంబర్ మంథని సురేష్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రశాంత్ రెడ్డి, , ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# మంథనిలో మంత్రి శ్రీధర్ బాబు విస్తృత పర్యటన

**మంథని, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** మంథని పట్టణంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం విస్తృతంగా పర్యటించారు. మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 27వ వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గాంధీ చౌక్ లో మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఏర్పాటు చేసిన మజ్జిగ కేంద్రాన్ని, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. 13వ వార్డ్ కౌన్సిలర్ ఎల్లంకి వంశీధర్ వార్డ్ కార్యాలయాన్ని ప్రారంభించి, యూత్ కాంగ్రెస్ డిఎస్ఆర్ యువసేన వ్యవస్థ అధ్యక్షుడు బండ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీపాద స్మారక వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మంత్రి శ్రీధర్ బాబు బహుమతులు అందజేశారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేసిన అనంతరం మంత్రి శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ ఆసుపత్రినీ ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకుంటూ, ఆసుపత్రికి వచ్చిన రోగుల పట్ల మర్యాదగాపూర్వకంగా నడుచుకుంటూ వారికి నాణ్యమైన వైద్యాన్ని అందించాలని సూపర్డెంట్ కు ఆదేశించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రతిమ ఆస్పత్రి ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ సందర్శించారు. కొమరవెల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి దుప్పట్లును మంత్రి శ్రీధర్ బాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమల్లో ముఖ్యఅతిథిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ విజయరమణరావు, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ రైతు ప్రకాష్ రెడ్డి, వివిధ విభాగాల చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## బేగంపేటలో బస్ షెల్టర్ ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**రామగిరి, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి) :** మండలంలోని బేగంపేటలో సోమవారం ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు బస్ షెల్టర్ ను ప్రారంభించారు. కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ నేతృత్వంలో నిర్మించిన నూతన బస్ షెల్టర్ నీ ప్రారంభించిన సందర్భంగా దాసరి శివను మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టివేత

**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 13,ప్రజాజ్యోతి:** కరీంనగర్ లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను కరీంనగర్ రూరల్ పోలీసులు సోమవారం పట్టుకున్నారు.సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రెండు వేర్వేరు చోట్ల పోలీసులు పెట్రోలింగ్‌లో నిర్వహిస్తుండగా సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన దర్శనాల రాకేష్ మానేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తవ్వి తన ట్రాక్టర్ ద్వారా తరలిస్తుండగా జూబ్లీ నగర్ గ్రామ పరిసరాల్లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనల్లో పాల్గొన్న రెండు ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేసి, నిందితుల పై కేసులు నమోదు చేశారు. అనంతరం వారిని కోర్టుకు తరలించారు.అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

## మాజీ స్పీకర్ శ్రీపాదరావు ఆవిష్కరన

### పూలమాలవేసి నివాళి అర్పించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి):** మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి ని పురస్కరించుకొని మంథనిలో శ్రీపాద కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు కాంస్య విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. శ్రీపాద కాలనీలో గోవిందుల రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీపాద రావు కాంస్య విగ్రహాన్ని ముఖ్య అతిథులుగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ చేతుల మీదుగా ఆవిష్కరించగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారు శ్రీపాదరావు స్మరించుకుంటూ వారు చేసినటువంటి సేవలను కొనియాడారు. శ్రీపాదరావు తనయుడు మంత్రివర్యులు శల దుద్దిల్ల శ్రీధర్ బాబు వారి ఆశ సాధనలో ఎల్లప్పుడూ 1ముందుంటు ఈ మంథని ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రం లోనే అత్యధిక నిధులు ఈ ప్రాంతానికి తీసుకు రావడంలో శ్రీధర్ బాబు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని అన్నారు. దుద్దిల్ల శ్రీపాద రావు ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఎంతో హుందాతనానికి, విలువలకి మారుపేరుగా నిలిచారన్నారు. ఆయన 1999 ఏప్రిల్ 13న నక్సలైట్ల తూటాలకు బలయ్యారని. ఈ రోజున ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వర్ధంతి కార్యక్రమాలను జరపాలని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రీపాద రావు అభిమానులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, పాల్గొన్నారు

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి.

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 13( ప్రజాజ్యోతి )** మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరగనున్న స్వర్గీయ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. అంబేద్కర్ జయంతి వేడుకలకు హాజరయ్యే ప్రజలు వివిధ సంఘాల నేతలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. వేసవి కాలం నేపథ్యంలో అందుకు అనుగుణంగా వసతులు కల్పించాలని ఆదేశించారు. అంబేద్కర్ జయంతి వేడుకలు కనీవినీ ఎరుగని రీతిలో ఘనంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. తహసిల్దార్ నరేందర్ తో పాటు పలువురు అధికారులు దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గృహ ప్రవేశాలకు ఎమ్మెల్యే హాజరు

శంకరపట్నం మండలం కన్నాపూర్,రాజాపూర్,లింగాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సోమవారం జరుపుకున్న గృహ ప్రవేశాలకు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కన్నాపూర్లో బండి కొమురమ్మ - సదయ్య దంపతులు, రాజాపూర్ గ్రామంలో రెడ్డి వర్ణ జంపయ్య దంపతులు, లింగాపూర్ గ్రామంలో నాగండ్ల సృజన రాజు దంపతులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, వారు నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా గృహ ప్రవేశాలు జరుపుకున్న సదరు దంపతులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభినందిస్తూ శాలువాలతో సత్కరించారు.గారి నూతన ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన గౌరవ మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు & టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ గారు

**వైకుంఠ రథం అందజేత**

శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామ సర్పంచ్ కొంకటి రవి పంచాయతీ కార్యాలయానికి వైకుంఠ రథాన్ని బహూకరించారు. సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వైకుంఠ రథాన్ని ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ పంచాయతీకి అందజేశారు. గ్రామస్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సొంత నిధులతో వైకుంఠ రథాన్ని సమకూర్చిన సర్పంచ్ కొంకటిని రవిని ఎమ్మెల్యే ప్రత్యకంగా అభినందించారు.

అంతకు ముందు రాజపూర్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం భూమిపూజ చేశారు.

**పరామర్శ**

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన శంకరపట్నం మండలం ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ బొల్లెడ్ల కమలను టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. సోమవారం లింగాపూర్ లోని ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించడమే కాకుండా ప్రమాదానికి దారితీసిన పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాల్లో పీసీసీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



నాంపెల్లి తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కవ్వ పద్మ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ, కన్నాపూర్, రాజాపూర్,లింగాపూర్ గ్రామాల పార్టీ అధ్యక్షులు చింతిరెడ్డి రాజిరెడ్డి, తాటికొండ సదానందం, తడిసిన నారాయణ రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, మెట్పల్లి ఉప సర్పంచ్ గొట్టె మధు, పార్టీ నాయకులు అడెపు అజయ్, ఇసామొద్దీన్, రాజయ్య పాల్గొన్నారు.